www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 1 అక్టోబర్ 2023

5

తెరుచుకున్న రామేశ్వరం మొగ

ప్రజాశక్తి - అమలాపురం

గోదావరి సెంట్రల్ డెల్టాలోని వాసాల తిప్ప మేజర్ డ్రెయిన్, దిగువ కౌశిక మేజర్ డ్రెయిన్, పంచనది మీడియం డ్రెయిన్‌లు బంగాళాఖాతంలో కలిసే ప్రదేశంలో ఉన్న అల్లవరం మండలం నక్కా రామేశ్వరం మొగ శనివారం తెరుచుకుందని కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. ఇది పూడుకుపోవడం వల్ల అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలా ల్లోని సుమారు 35 వేల ఎకరాలు ముంపునకు గురయ్యాయి. గుర్తించిన ఇరిగేషన్ అధికారులు రూ.20లక్షల సిఎస్ఆర్ నిధులతో పూడిక తీత పనులు చేపట్టారు. రెండు రోజుల్లో పూర్తిగా మొగ పూడికతీత పనులు పూర్తయ్యాయని తెలిపారు.

ఇపిడిసిఎల్‌లో భారీ కుంభకోణం

- రూ.86 లక్షల పిఎఫ్ సొమ్ము సొంత ఖాతాల్లోకి?
- సంబంధిత ఉద్యోగిపై ఎస్ఇకి ఫిర్యాదు
- గుట్టుచప్పుడు కాకుండా సస్పెన్షన్ ?
- కాపు కాస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపిఇపిడిసిఎల్ ఉద్యోగుల పిఫ్ ఖాతా సొమ్ము మళ్లింపు ద్వారా భారీ కుంభకోణం ఆలస్యంగా వెలుగుచూసింది. ఒక ఉద్యోగి సుమారు రూ.86 లక్షలకుపైగానే ఉద్యోగుల పిఎఫ్ సొమ్మును తన సొంత ఖాతాలోకి మళ్లించుకున్నాడు. రాజమహేంద్రవరం, రామచంద్రపురం డివిజన్లలో సీనియర్ అసిస్టెంట్ క్యాషియర్‌గా పనిచేసిన ఈ ఉద్యోగి 2017 నుంచి 2021 మధ్య నాలుగేళ్ల కాలంలో ఈ కుంభకోణానికి పాల్పడ్డాడు. ఇటీవల ఒక అధికారి జరిగిన కుంభకోణంపై రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈకి ఫిర్యాదు చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేశారు. నిందితునికి అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి అండగా నిలవడంతో సస్పెన్షన్‌కు మాత్రమే అధికారులు పరిమితమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎపి ఇపిడిసిఎల్ రాజమహేంద్రవరం సర్కిల్ పరిధిలోని రాజమహేంద్రవరం, రామచంద్రపురం డివిజన్లలో 2017 నుంచి 2021 మధ్య కాలంలో ఎవి.రామేశ్వరరావు సీనియర్ క్యాషియర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన పిఎఫ్ సొమ్మును పూర్తిగా జమచేయకుండా 40 శాతం సొమ్మును తన సొంత ఖాతాలకు మళ్లించుకున్నాడు. తన కింద పనిచేసే మరో ముగ్గురు జెఎవల భాగస్వామ్యంతో పిఎఫ్ సొమ్మును దారి మళ్లించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి సంబంధిత ఉద్యోగి రాజమహేంద్రవరం నగరంలోని టి.నగర్‌లో ఉన్న ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, తణుకు ఎస్‌బిఐ బ్రాంచ్‌లో ఖాతాలు ఈ సొమ్మును జమ చేసుకున్నట్లు సమాచారం. ఆ సొమ్మంతో పశ్చిమ గోదావరి జిల్లాలో పలు స్థిరాస్తులను కొనుగోలు చేసినట్లు తెలిసింది.

కుంభకోణం బయటపడిందిలా...

కుమార్తె వివాహం చేసుకునేందుకు పిఎఫ్ లోన్ కోసం ఒక ఉద్యోగి దరఖాస్తు చేసుకున్నాడు. ఆ ఉద్యోగి పిఎఫ్ ఖాతాను పరిశీలించిన సంబంధిత శాఖ అధికారులు లోన్ ఇచ్చేంత సొమ్ము ఖాతాలో లేదని తేల్చిచెప్పారు. తన పిఎఫ్ ఖాతాకు 60 శాతం చొప్పున మాత్రమే సొమ్ము జమ కావడాన్ని ఉద్యోగి గుర్తించాడు. ఈ విషయాన్ని పిఎఫ్ శాఖకు చెందిన అధికారుల ద్వారా తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం 22 మంది ఉద్యోగులకు సంబంధించి పిఎఫ్ ఖాతాల్లో ఈవిధమైన గందరగోళం నెలకున్నట్లు అధికారులు గుర్తించారు. 2017 నుంచి 2021 వరకూ రాజమహేంద్రవరం, రామచంద్రపురం డివిజన్లలో జరిగినట్లు తేలింది. ఆ సమయంలో సీనియర్ క్యాషియర్‌గా విధులు నిర్వర్తించిన ఎవి రామేశ్వరరావు ఇందుకు కారణమని అధికారులు గుర్తించారు.

కుంభకోణంపై ఎస్ఇకి ఫిర్యాదు

ఉద్యోగుల పిఎఫ్ ఖాతాకు జమ చేయాల్సిన సొమ్మును తన సొంత ఖాతాకు జమ చేసుకున్న ఎవి రామేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని, తమ విచారణలో సుమారు రూ.20 లక్షల వరకూ దారిమళ్లించినట్లు గుర్తించామని రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈకి ఇక స్థాయి అధికారి ఆగస్టు 31న ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితమే నిందితుని విధుల నుంచి సస్పెండ్ చేసి, ఈ విషయాన్ని గుట్టుగా ఉంచినట్లు సమాచారం. నిందితుని సామాజిక వర్గానికి సంబంధించిన ప్రజాప్రతినిధి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపింది. అందుకనే సస్పెన్షన్ గుట్టుగా ఉంచారని సమాచారం.

విచారణకు ఆదేశించాం

రామచంద్రపురంలో ఆర్థిక పరమైన సమస్య వచ్చినట్లు తన దృష్టికి వచ్చింది. దీంతో విచారణకు ఆదేశించాం. విచారణ నివేదిక 3న విచారణ కమిటీ నివేదిక అందించనుంది. ఈ విషయంలో పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం.

- పివిఎస్ఎన్ మూర్తి

ఎస్ఇ, రాజమహేంద్రవరం సర్కిల్, ఎపి ఇపిడిసిఎల్

సమావేశంలో మాట్లాడుతున్న హరిబాబు

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులివ్వాలి

కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి - అమలాపురం

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎంప్లాయిస్ హోమ్‌లో శనివారం కౌలు రైతు సంఘం, ప్రజా సంఘాల విస్తృత సమావేశం జరిగింది. అమలాపురంలో ఈ నెల 11న రాష్ట్ర సదస్సు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో వర్షాభావ పరిస్థితి వల్ల పంటల సాగు ఆలస్యమైందన్నారు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షం కురవడంతో చాలా ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మెట్ట ప్రాంత మండలాల్లో చెరువులు నిండలేదన్నారు. భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంత కాలంగా వ్యవసాయం నష్టాలతో రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. కష్టపడి పంటలు పండించినా మార్కెట్లో ధరలు రాక నష్టపోయారన్నారు. ధాన్యం కొనుగోలు నిబంధనలు పేరుతో జరుగుతున్న మోసాలతో రైతులకు మద్దతు ధర అందట్లేదన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు చెల్లించడానికి అధిక వడ్డీలకు ప్రయివేటు అప్పులపై ఆధార పడాల్సి వస్తోందన్నారు. తొమ్మిదేళ్లలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.12 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు మాత్రం ఒక్కపైసా కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ప్రతి రైతుకూ రూ.2 లక్షలు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక నిబంధనలు పెట్టి రైతు భరోసా ఇవ్వకుండా కౌలు రైతులకు మొండి చేయి చూపారన్నారు. నిబంధనలు సడలించి కౌలు రైతులందరికీ రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జిఒ 660 రద్దుచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతగా పంటల బీమాను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు అంద్ర మాల్యాద్రి, బి.బలరాం, కారెం వెంకటేశ్వరరావు, జి.దుర్గాప్రసాద్, కె.కష్ణ, ఎన్.బలరాం, టి.నాగవరలక్ష్మి, అప్పారి వెంకటేశ్వరరావు, ఎస్.సూర్యనారాయణ, బుంగ సత్యనారాయణ, భీమాల శ్రీను, తాడి శ్రీరాంమూర్తి తదుతరులు పాల్గొన్నారు.

గంగలకుర్రులో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు పంచాయతీ పరిధి సిద్దార్థ్ నగర్‌లో శనివారం సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో శానిటేషన్ పనులు చేపట్టారు. బ్లీచింగ్ చల్లించి అవసరమైన చోట్ల హైపోక్లోరైడ్ ద్రావణం స్ప్రే చేయించామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యు.ప్రశాంతి, కార్యదర్శి ఎన్.సత్యవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - అమలాపురం

స్పందనలో వచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది అక్టోబర్‌లో జిల్లాలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన, జగన న్నకు చెబుదాం కార్యక్రమాలు వివరాలను ఆయన శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. .అక్టోబర్ 4న అయినవిల్లి మండల ఎంపిడిఒ కార్యాలయంలో, అక్టోబర్ 6న రాయవరం ఎంపిడిఒ కార్యాలయంలో, అక్టోబర్ 11న మండపేట మండల ఎంపిడిఒ కార్యాలయంలో, అక్టోబర్ 13న ఐ.పోలవరం మండల ఎంపీడీవో కార్యాలయంలోను అక్టోబర్ 18వ తేదీ బుధవారం రావులపాలెం మండల ఎంపిడిఒ కార్యాలయంలోనూ అక్టోబర్ 20వ తేదీ శుక్రవారం కే గంగవరం మండల ఎంపీడీవో కార్యాలయంలోను, అక్టోబర్ 25వ తేదీ బుధవారం అల్లవరం మండల ఎంపీడీవో కార్యాలయంలోను 27వ తేదీ శుక్రవారం ఆత్రేయపురం మండల ఎంపీడీవో కార్యాలయం లోను స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ఆయా మండలాల పరిధిలో అర్జీ దారులు ఈ యొక్క సమా చారాన్ని గుర్తించుకుని ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని తమ తమ సమస్యలను స్పందన జగన న్నకు కార్యక్రమం దృష్టికి తెచ్చి పరిష్కార మార్గాలు కోరాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని వైస్ ఎంపిపి-2 సానబోయిన నాగేశ్వరరావు సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశపు హాల్లో నాగేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం మాట్లాడారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి సమస్యలను స్పందనలో తెలిపినా పరిష్కరించట్లేదని చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్ సమావేశంలో ప్రస్తావించారు. మాంసాహారంలో కల్తీ లేకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ముమ్మిడివరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశి హనుమంత రావు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఒటిఎస్‌లో డబ్బులు కడితే క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సొసైటీ అధ్యక్షులు ఏడిద సుబ్బు తెలిపారు. కాట్రేనికోనలో బస్టాండ్ ఆధునికీకరణకు రూ.లక్ష మంజూరయ్యాయని ఆర్‌టిసి అధికారి తెలిపారు. చెయ్యేరులో కూల్చేసిన బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేష్ డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా జిల్లాలో టిడిపి ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. **మండపేటలో** మున్సిపల్ కార్యాలయం వద్ద కళ్లకు, నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ఒంటి కాలిపై నిలబడి టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. శనివారం రాత్రి స్థానిక కలువపువ్వు సెంటర్లో మోత మోగిద్దాంలి కార్యక్రమం పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వేసిపి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

అమలాపురంలో మెట్ల రమణబాబు భవన్‌లో మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనంద రావు ఆధ్వర్యంలో 18వ రోజు శెట్టిబలిజ సంఘం వారు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లాడ స్వామి నాయుడు, పెచ్చెట్టి బాబు, పెచెట్టి విజయలక్ష్మి, పెచెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

కళాకారులు వివరాలను అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం

గుర్తింపు కార్డుల జారీ నిమిత్తం జిల్లాలోని కళాకారులందరూ 5వ తేదీ లోపు వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి పంపాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు నూతన గుర్తింపు కార్డు జారీ చేసేందుకు నిర్ణయించిందన్నారు. పేరు, పుట్టిన తేదీ, బ్లడ్ గ్రూప్, కళారూపం, ఎన్ని సంవత్సరాల అనుభవం, ఆధార్ నెంబర్, అడ్రస్ వివరాలతో ఎ4 సైజు కాగితంపై స్పష్టంగా వివరాలు రాసి ఇవ్వాలన్నారు.

జిల్లాలో జగనన్న సురక్ష శిబిరాలు ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

రామచంద్రపురంలో వైద్య శిబిరంలో వైద్యసిబ్బందితో మంత్రి వేణు

జిల్లాలో జగనన్న సురక్షలో భాగంగా వైద్యశిబిరాలు ప్రారంభమయ్యాయి. **రామచంద్రపురంలో** నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకష్ణ పాల్గొని ప్రారంభించారు. ఇప్పటికే వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి సర్వే చేశారన్నారు. జబ్బు ఉన్న వారి డేటాను గుర్తించారన్నారు. వారందరికీ వైద్య సేవలు అందేలా జగనన్న సురక్ష శిబిరాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, జడ్‌పిటిసి సభ్యులు మెర్నీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఎంపిడిఒ సలాట్ రాజు,పాల్గొన్నారు. **మండపేట** మండలంలో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకం ఏర్పాటు చేశామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గొల్లపుంత కాలనీలో వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, ఎంపిడిఒ ఐదం రాజు పాల్గొన్నారు. **ఆలమూరు** మండలంలోని జొన్నాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదపళ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.భవాని శంకర్ పర్యవేక్షణలో ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తాడి ఆదిత్య రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలం ఎన్.కొత్తపల్లిలో నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ కుంచే చిట్టికుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసురాజు, మాజీ సర్పంచ్ బొడ్డు బుజ్జి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మండలం కొమరాడలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ వలవల సత్యవేణి ప్రారంభించారు. లూటుకుర్రు వైద్యాధికారిని రమ్య శైలజ వైద్య పరీక్షలు నిర్వహించి ౦దులు అందజేశారు. **ఆత్రేయపురం** మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ డివిఎస్.అనిల్‌కుమార్, జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కొండా అన్నపూర్ణ, పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. **అంబాజీపేట** హైస్కూల్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ వెంకట్రాజు, సొసైటీ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్ పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** మండలం తాండవపల్లిలో నిర్వహించిన జగనన్న వైద్య శిబిరాన్ని అమలాపురం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దంగేటి డోలామణిరుద్ర ప్రారంభించారు. జడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రాంగోపాల్, సర్పంచ్ గంగుమళ్ల ఏసుబాబు, ఎమ్మిడివరప్పాడు సర్పంచ్ రేలంగి దుర్గారావు, ఎంపిటిసి రేవు శ్రీను పాల్గొన్నారు. **అయినవిల్లిలో** నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. ఎంపిపి మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జడ్‌పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బయ్య చిన్నబాబు పాల్గొన్నారు.

నరసింహదేవర సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ఎంఎల్‌సి, దక్షిణ భారతదేశ మొట్టమొదటి రూరల్ బ్యాంక్ వ్యవస్థాపకులు, వ్యవసాయ సహకార ఉద్యమ దిక్సూచి, రైతు సొసైటీల సుస్థిరతకు నరసింహ దేవర చేసిన సేవలు ఎనలేనివని చైర్మన్ వైట్ల సత్యనారాయణ, సభ్యులు చల్లా నానాజీ, చిర్రా శీనుబాబు కొనియాడారు. ఆలమూరు వాసి నరసింహదేవర సత్యనారాయణ 68వ వర్ధంతిని బొబ్బా చిన్న వీరన్న సహకార సంఘ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రైతాంగానికి, సహకార రంగానికి చేసిన సేవలను పలువురు వక్తలు వివరించారు. అలాగే నరసింహ దేవర సత్యనారాయణ ముని మనవడు నరసింహదేవర శ్రీనివాస శాస్త్రిని ఘనంగా సన్మానించారు. పాల్గొన్నారు. అనంతరం పేదలకు, రిక్షా కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బొబ్బా రామసుబ్రహ్మణ్యం చౌదరి, సింగ్ బాబు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐకి కాపు సంఘం నాయకుల అభినందన

ఆలమూరు : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎల్.శ్రీనునాయక్‌ను ఆలమూరు శ్రీకష్ణదేవరాయ కాపు సంఘ నేతలు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి బొకేలు అందించిన అభినందనలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామానుజుల శేషగిరిరావు, చల్లా నానాజీ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

రెండు జతల తాళిబొట్ల అందజేత

మండపేట : తన భార్య చుండ్రు సరిత జ్ఞాపకార్థం ఇద్దరు పేద యువతుల వివాహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ రెండు జతల తాళి బొట్లను అందించారు. తన స్వగృహంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన వీటిని వివాహం నిశ్చయమైన వధువులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిత మృతి తనకు తీరని లోటన్నారు. ఆమె జ్ఞాపకార్థం రూ.52 వేల విలువైన తాళి బొట్లను అందించారు. ఇకపై ప్రతి ఏటా తమ పెళ్లి రోజైన మార్చి 13న ఐదుగురు పేద మహిళలకు తాళి బొట్లను అందించాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చుండ్రు పెద్ద చౌదరి, శిరంగు ఈశ్వరరావు, బండి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌పి ప్రసాద్‌కి ప్రజా రక్షక పురస్కారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్‌కు లయన్ జివి రావు మోడరన్ ఫౌండేషన్ తరుపున ప్రజా రక్షక పురస్కారాన్ని అందించారు. మోడరన్ డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం పసలపూడి జిబిఎమ్ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యువత స్పష్టమైన లక్ష్యంతో చదువుతూ భవిష్యత్‌లో గొప్ప విజయాలు సాధించి తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

సోమవారం స్పందన రద్దు

ప్రజాశక్తి - అమలాపురం

అక్టోబర్ 2వ తేదీ సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సెలవును ప్రకటించిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక స్పందనను రద్దు చేశామని కలెక్టర్ కార్యాలయం అధికారులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు గమనించాలన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుల జయంతి

మండపేట : స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని శనివారం ముందస్తుగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు ఉపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, చిట్టూరి వెంకట శ్రీధర్, శేషారత్నం విద్యార్థులతో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

కార్టూ'నిజం'



కారు యాత్రలు, పాదయాత్రలకు పర్మిషన్ లేదయ్యా..!! ఓన్లీ.. తీర్థయాత్రలకు మాత్రమే అనుమతి ఇస్తాం..!!

డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం పట్ల హర్షం

ప్రజాశక్తి - మండపేట

డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం పట్ల పలువురు కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి, కో-ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, చైర్ పర్సన్ రాణి మాట్లాడారు. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను మెయిన్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసేయాల్సి ఉందన్నారు. చెత్త సమస్య పరిష్కారానికి డంపింగ్ యార్డు నిమిత్తం 2.75 ఎకరాలు సేకరించామని ఎంఎల్‌సి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట, చైర్ పర్సన్ రాణి, కమిషనర్లను కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. తొలుత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎంఎల్ఎ వేగుళ్ల, టిడిపి కౌన్సిల్ సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, కౌన్సిల్ సభ్యులు చిట్టూరి సతీష్, మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవిందరాజు

రామచంద్రపురం : రామచంద్రపురం నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పండు గోవిందరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

ఐ.పోలవరం : ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. ప్రజ్ఞా సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సదస్సు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల్పరించారు. ముఖ్య అతిథిగా హెచ్‌ఎం వీధి సురేష్‌బాబు హాజరై స్వామినాథన్ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, ఎఎస్ఎస్ఎన్ మూర్తి, కె.మహేష్ పాల్గొన్నారు.

105 మందికి కంటి వైద్య పరీక్షలు

అమలాపురం రూరల్ : గున్నేపల్లి అగ్రహారంలో సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు(రాము) ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 105 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారని సర్పంచ్ తెలిపారు. 35 మందికి కంటి ఆపరేషన్ చేయాలని డాక్టర్ కావ్య లహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడిపూడి నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రవతకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ కోరారు. మామిడికుదురు ప్రధాన రహదారుల చెంత పేరుకుపోయిన చెత్త తరలింపు చర్యలను శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.ఎస్.వి.ఎస్.ప్రసాద్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి ఎస్‌వి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పూర్వ విద్యార్థి ఎం.కామేశ్వరరావుకు శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల యాజమాన్యం రూ.25 వేల ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహారావు మాట్లాడారు. కామేశ్వరరావు కాకినాడ సెవెన్ స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని కామేశ్వరరావు సోదరి సత్యవాణికి ఈ మొత్తాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.మనోహర్, ఆంధ్రసేవారత్న కరాటం ప్రవీణ్, ఎమ్‌డి కె.శ్రావణ్‌దిలీప్, హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతి సాధనకు కృషి

ఆలమూరు : సొసైటీ అభివద్ధి చెందాలంటే సుస్థిరమైన ఆర్థిక ప్రగతి సాధించేందుకు సంఘ సభ్యులు కృషి చేయాలని వైసిపి మండల కన్వీనర్ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని చొప్పెల్ల పిఎసిఎస్ చైర్మన్ వీరాగంగరాజు అధ్యక్షతన జరిగిన సంఘ మహాజన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిఇఒ సొసైటీ ఆర్థిక పరిస్థితిని వివరించారు. సొసైటీలో 1,410 మంది సభ్యులకు 914 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. 630 మందికి రూ.2.34 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. రూ.1,45,50,000 బకాయిలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సొసైటీ నష్టాల్లో ఉందని, రైతులందరూ తీసుకొన్న రుణాలను త్వరగా చెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు అడబాల వీర్రాజు, గుర్రపు శ్యామ్ సుందరం, వైసిపి నేతలు దొండపాటి చంటి, మోటూరి సురేష్, రైతులు పాల్గొన్నారు.

భీమేశ్వరునికి రూ .15.62 లక్షల ఆదాయం

రామచంద్రపురం : ద్రాక్షారామ భీమేశ్వర స్వామికి హుండీల ద్వారా రూ.15.62,881 ఆదాయం సమకూరిందని ఇఒ పితాని తారకేశ్వరరావు తెలిపారు. శనివారం జరిగిన హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయశాఖ తనిఖీదారు ఆర్.బాలాజీరామ్ ప్రసాద్, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. జగ్గంపేట వైపు వెలుతున్న కారును రాంగ్ రూట్‌లో అజాగ్రత్తగా ద్విచక్ర వాహనంపై వెళ్లిన పాలిశెట్టి గణేష్(29), ఉడతా సాయి(22) వేగంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గణేష్ ఎగిరి రోడ్డుకు అవతలి వైపు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన సాయిని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు గణేష్ తుని మండలం హంసవరం, సాయి రంగంపేట మండలం వడిశలేరు గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ వడిశలేరులో ఉంటూ గృహ నిర్మాణ పనులు చేస్తున్నారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నిర్మాణం పూర్తి చేసుకున్న జగనన్న కాలనీలను ప్రారంభించేందుకు అక్టోబర్ 5న జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో కార్పొరేషన్ ప్రత్యేక అధికారులు, నోడల్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలతో శనివారం కమిషనర్ నాగనరసింహారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 33 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే ప్రక్రియ నాలుగేళ్ల క్రితం కాకినాడ జిల్లా నుంచేసిఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. కేటాయించిన స్థలాల్లో సకల మౌలిక సదుపాయాలు, వసతులతో సామర్లకోట వద్ద జగనన్న కాలనీలను ఈ జిల్లా నుంచే ప్రారంభించడం మరింత సంతోషదాయకమన్నారు. సామర్లకోటలో ఈ నెల 5న సిఎం పాల్గొనే సభకు కాకినాడ ప్రాంత గహనిర్మాణ లబ్ధిదారులు కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మెప్మా పీడీ ప్రియంవద, టిపిఆర్ఒ మానే కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో 3న స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీ కోసం అక్టోబర్ 3న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్ కోర్సులలో చేరవచ్చున్నారు. స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరవ్వాలని కోరారు. వివరాలకు 9490106530లో సంప్రదించాలని తెలిపారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిఇఒ

స్ఫూర్తిదాయకంగా మేరా మిట్టీ.. మేరీ దేశ్..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

విద్యార్థులలో దేశభక్తిని, దేశం పట్ల భక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేరా మిట్టీ.. మేరీ దేశ్.. కార్యక్రమం స్ఫూర్తివంతంగా సాగడానికి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని డిఇఒ జి.నాగమణి పేర్కొన్నారు. శనివారం విద్యాశాఖ కార్యాలయంలో మన దేశం మన మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ నాగమణి మాట్లాడుతూ పిల్లల్లో దేశం పట్ల గౌరవం, దేశభక్తి కలిగించే విధంగా మహనీయుల సేవలను పిల్లలకు వివరిస్తూ వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వారం రోజులుగా చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని పాఠశాలలూ విజయవంతంగా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిరోధంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్య వివాహాల నిరోధక నియమాలు-2023పై విస్తతంగా ప్రచారం చేసి బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాల్యవివాహాల నిరోధంపై అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. అధికారులు, సిబ్బంది బాల్యవివాహాల నిరోధానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో విస్తతంగా అవగాహన పెంచాలన్నారు. ఈ సదస్సులో తహశీల్దారు జితేంద్ర, ఎంపిడిఒ అశోక్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష, ఎసిడిపిఒ ఎ.జ్యోతి, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, వెంకటలక్ష్మి, నిర్మల, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలపై సర్కారు ఉక్కుపాదం..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపడంపై సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కొంతకాలంగా అనుసరిస్తున్న విషయం విదితమే. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ రంగాల వర్కర్లు చేస్తున్న ఆందోళనలను భగ్నం చేయటమే లక్ష్యంగా పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులు తీరు ఈ విమర్శలకు మరింత బలం చేకూర్చేలా మారుతోంది. తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు విజయవాడకు తరలి వెళ్లారు. ఉమ్మడి జిల్లాలో ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రయత్నించిన పోలీసులు విఫలయత్నం అయ్యారు. రైల్వేస్టేషన్లలో కాపు కాసి అంగన్‌వాడీలను ఎక్కడికక్కడే పోలీసులు అడ్డుకోలేక నిర్బంధానికి గురి చేశారు. పోలీసు స్టేషన్లలో గంటల తరబడి నిర్బంధించి వ్యక్తిరేకంగా పూచీకత్తుతో ఎట్టకేలకు విడుదల చేశారు. దీని కారణంగా వ్యతిరేకంగా మరుసటి రోజు జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ధర్నాల్లో పోలీసుల జులుం ప్రదర్శించారు. ఆంక్షల పేరుతో పోలీసులు ఉక్కుపాదం మోపారు. కాకినాడ సిఐ వ్యవహరించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజమహేంద్రవరంలోనూ సిఐ అంగన్‌వాడీ కార్యకర్తలను, ప్రజాసంఘాల నాయకులను దుర్భాషలాడటం విమర్శలకు దారి తీసింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇటువంటి దుశ్చర్యల ఫలితంగాన

అధికారానికి దూరమైన విషయం తెలిసిందే. గత అనుభవాల నుంచి పాఠాలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోంది. ఇటువంటి పరిణామాలు రాబోయే రోజుల్లో అధికారానికి దూరం చేయక తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

తెలుగుదేశం పార్టీలో అటెన్షన్....

తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్‌ను అరెస్టు చేస్తారనే వార్తలు ఆ పార్టీలో అటెన్షన్‌మొదలైంది. ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం విదితమే. ఈ వారంలో రిమాండ్ ముగిసినప్పటికీ న్యాయమూర్తి అక్టోబరు 5వరకూ రిమాండ్‌ను పొడిగించడంతో 21 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న విషయం విదితమే. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపైనా పలువురు వ్యక్తం చేసిన సందేహాలను జైలు అధికారులు ప్రకటనల ద్వారా నివృత్తి చేశారు. కోర్టు సిఐడి కస్టడీకి అనుమతివ్వటంతో రెండ్రోజుల పాటు జరిగిన విచారణ అనంతరం విచారణకు సహకరించలేదని వైసిపి, సహకరించామని టిడిపి నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. అక్రమ కేసులని టిడిపి, పూర్తి ఆధారాలతో అరెస్టు చేశారని వైసిపి నేతలు విమర్శలు, ప్రతివిమర్శలతో జవాబీప్యలు పరిపాటిగా మారిపోయింది. తాజాగా లోకేష్‌కు సిఐడి అధికారులు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. తనకు సంబంధం లేని కేసుల్లో తన పేరును చేర్చారని లోకేష్ అభిప్రాయం వ్యక్తం చేయడాన్ని అధికార పార్టీ నేతలు కొట్టిపారేస్తున్నారు. టిడిపి పిలుపుతో నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. మోత మోగిద్దాం కార్యక్రమంలో ప్రజలు పాక్షికంగా పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల మోత

విద్యుత్ ఛార్జీల మోత మోగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల నడ్డి విరుస్తోందంటూ ప్రజలువాపోతున్నారు. వినియోగపు ఛార్జీలకు రెట్టింపుగా బిల్లులు జారీ చేయటం విమర్శలకు దారి తీస్తోంది. విద్యుత్ సంస్థలకు సర్ ఛార్జీలు వసూళ్లు చేసేందుకు అవకాశం కల్పించిన విషయం విదితమే. దీంతో వివిధ రకాల పేర్లతో గత నాలుగు నెలలుగా ఎపిఇపిడిసిఎల్ వసూళ్లకు తెర లేపింది. గతంలో నెలకు కనీసం 1000 మించని ఛార్జీలు తాజాగా తాజాగా రూ.2000 మించిపోతోందని సామాన్యులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగపు యూనిట్లు యథాతథంగా న్నప్పటికీ అదనపు ఛార్జీలు విధించటంతో బిల్లులు ఆకాశాన్నంటుతున్నాయని వాపోతున్నారు. మరో వైపు విద్యుత్ కోతలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గడచిన వారం రోజులుగా కరెంటు కోతలు పరిపాటిగా మారాయి. డిమాండ్‌కు తగ్గట్లుగా సరఫరా లేకపోవటంతో రొటేషన్ పద్ధతిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అధికారులు జవాబిస్తున్నారు. ఛార్జీల భారం తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన నిరసనలలో ప్రజలు స్వచ్ఛంధంగా భాగస్వాములవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా వ్యతిరేకగతను గుర్తించకపోతే వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో పరాభవం తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సిఎం జగన్ పర్యటన వివరాలివీ..

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణంలో అక్టోబర్ 5న ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. శనిఆరం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో సిఎం పర్యటన వివరాలను దొరబాబు వెల్లడించారు.

5న ఉదయం 10 గంటలకు పెద్దాపురం రోడ్డులో ఉన్న హెలిపాడ్ వద్ద సిఎం దిగుతారన్నారు. బస్సులో రోడ్‌షోగా జి.రాగంపేట రోడ్డులోని జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం జగనన్న లేఔట్‌లో 2,412 పేదల గృహాలను సందర్శించి సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను చేపడతారన్నారు. దీనిలో భాగంగా జగనన్న కాలనీలో నిర్మించిన పలు పార్కులను ఆయన ప్రారంభిస్తారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారన్నారు. సిఎం పర్యటనకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విఐపిల వాహనాలకు, రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ, వేట్లపాలెం పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు హెలిప్యాడ్ ఎదురుగా గల లేఔట్‌లో పార్కింగ్ ప్లేస్ ను కేటాయించినట్లు తెలిపారు. తుని, పిఠాపురం, కత్తిపూడి మీదుగా వచ్చే వాహనాలకు స్థానిక పిఠాపురం రోడ్డులోని పాగా సురేష్ కుమార్ లేఔట్‌లో పార్కింగ్ను కేటాయించినట్లు


సిఎం పర్యటన వివరాలు వెల్లడిస్తున్న హౌసింగ్ చైర్మన్ దొరబాబు

తెలిపారు. సామర్లకోట, కాకినాడ పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలకు స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన గల పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ తొలిసారి సామర్లకోటలో పర్యటిస్తున్నందున ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలు, పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి పాల్గొని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా దొరబాబు కోరారు. ఈ సమావేశంలో సామర్లకోట పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ లు గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యారంగ సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఫిలిప్ రాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ కెఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి నల్లబిల్లి శ్రీనివాస్, రామచంద్రం, సిరాజ్ తదితరులు మాట్లాడారు. అనంతరం డిఆర్వో కే శ్రీధర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

వల్లభ స్వామికి రూ.3.4 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,57,780, అన్నదానం విరాళాల ద్వారా రూ.74,725, కేశఖండన ద్వారా రూ.8,160 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ధర్మకర్తల మండలి చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, మార్కండేయులు పాల్గొన్నారు.

కార్మికుల సేవలకు విలువ కట్టలేం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పారిశుధ్య వారియర్స్ సమాజానికి చేస్తున్న సేవలకు విలువ కట్ట లేమని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హి సేవ', 'ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0' కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన మెగా అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పారిశుధ్య విభాగం లో సేవలు అందిస్తున్న కార్మికులే అసలైన వారియర్స్ అని అభివర్ణించారు. వారిని సన్మానించుకోవడం చాలా సంతోషాన్నిస్తుందని, అలాగే నగరాన్ని స్వచ్ఛతా నగరంగా తీర్చిదిద్దటంలో ప్రజలు తమ సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొంటూ నగర పరిశుభ్రతను కాపాడాలన్నారు. 15 రోజులుగా 'ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0' కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఈ రోజు కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నగర పాలక సంస్థ కమిషనర్, వారి బందాన్ని అభినందించారు. కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ 'స్వచ్ఛతా హి సేవ' 'ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0' కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంఘాల సభ్యులు, నగర ప్రజలు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది భాగస్వామంతో ఘాట్లు, పార్కులు, మార్కెట్లు, కార్యాలయ భవనాలు శుభ్రపరిచే పనులు, సైకిల్ ర్యాలీ చేపట్టుట జరిగిందన్నారు. ఈ నెల 28న మున్సిపల్ స్టేడియంలో పెయింట్ ది వాల్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తాము పనిచేసే ప్రాంతంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆయా ప్రాం తాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల మన్ననలను పొందిన 25 మంది పని వారలను సన్మానించడం తన అదష్టంగా భావిస్తున్నామని, ఈ స్ఫూర్తితో అందరూ తమ తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రధానమంత్రి స్వచ్ఛ తా సందేశాన్ని ప్రజలం దరితో ప్రతిజ్ఞ చేయించారు. దీపాలంకరణ మరియు ఆకాశ దీపాలను ఎగురవేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల విద్యా ర్థులతో ప్రత్యక్ష సంగీత విభావరి, వివిధ నత్య కళాశాల వారితో సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్, రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, సిటిప్లానర్ జివిఎస్ఎన్.మూర్తి, ఎంహెచ్ఒ డాక్టర్.ఎ.వినూత్న, డిప్యూటి కమిషనర్ జి.సాంబశివరావు, ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపల్, ప్రముఖ సినీనటుడు భద్రం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎండాకు తెగులు నివారించాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని వ్యవసాయ క్షేత్రాలలో నాటిన సాంబ మసూరి రకం పంటలలో ఎండాకు తెగులు కనిపిస్తోందని పెద్దాపురం ఏరువాక కేంద్రం కో డైరెక్టర్ డాక్టర్ చెల్లా వెంకట నరసింహారావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు అప్రమత్తంగా ఉండి ఎండాకు తెగులు కనిపించినంతనే నివారణ కోసం పొలంలో నీరు మొత్తం తీసేసి కొత్త నీరు పెట్టాలన్నారు. నత్రజని ఎరువులు వేయకుండా కేవలం పొటాష్ ఎరువును మాత్రమే వాడుకోవాలన్నారు. నష్టనివారణకు పిచికారీ చేయాల్సిన మందుల గురించి వివరించారు.

స్వామినాథన్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

నూతన వరి వంగడాలను సృష్టించి, పలు వ్యవసాయ పరిశోధనలు చేసిన హరిత విప్లవ యోధుడు ఎంఎస్.స్వామినాథన్ ఆశయాల సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజు బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ప్రజా సంఘాల భవనంలో స్వామినాథన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో తాళ్లరేవు మండలంతో స్వామినాథన్ జ్ఞాపకాలను కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీ నరసింహ రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల బూరిబాబు గుర్తు చేశారు. విశ్వజన కళామండలి రమండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, న్యాయవాది యడ్ల కుటుంబరావు, కళాశాల లెక్చరర్ కడలి శ్రీనివాస్, సూరంపూడి కుమార్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి సంతోష్, శివ, గునిపే విష్ణు, పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రతినిధి గుత్తుల మల్లేశ్వరరావు, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య సిబ్బంది, విద్యార్థులు

ఆదిత్య ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన స్వచ్ఛతాహి సేవ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దత్తత గ్రామం యర్రంపాలెంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ పచ్చదనం - పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కషి చేయాలని, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ కలలు ఫలించేలా గ్రామాలను అభివద్ధి పథంలో నిలపాలని డాక్టర్ ఎంఎస్.రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్.శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పిఒ ఐవి.వీరాంజనేయులు పాల్గొన్నారు. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారి దత్తత గ్రామం కాట్రావులపల్లిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. పిఒ రఘునందన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతరిక్ష వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం అర్బన్, రూరల్ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, అర్బన్ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు అర్బన్ రేంజ్ బి.దిలీప్ కుమార్ తెలిపారు. ఉన్నత పాఠశాల 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు ఇస్రో వారిచే అంతరిక్ష పరిజ్ఞానంపై 50 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో కూడిన ప్రశ్నా పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అక్టోబర్ 8వన వీరికి బహుమతి ప్రధానం చేస్తామన్నారు.

రోటరీ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ సేవలు ప్రశంసనీయమని రోటరీ జిల్లా గవర్నర్ గవర్నర్ రావూరి సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలో గవర్నర్ రావూరి సుబ్బారావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ వారితో కలిపి వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకుని ఆయన రోటరీ క్లబ్ సభ్యులు మారథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడినుంచి రాయుడుపాలెంలోని రోటరీ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ తర్వాత తిలక్ వీధిలోని కంపర వీణారావు ఎలిమెంటరీ స్కూల్ సందర్శించి అక్కడ విద్యార్థులకు కుర్చీలు, స్టేషనరీ సామాన్లు పంపిణీ చేశారు. పిఆర్ గర్ల్స్ హైస్కూల్‌ను సందర్శించారు.

యానాం వార్తలు



ప్రశంసా పత్రాలు అందిస్తున్న సభ్యులు

విద్యార్థులకు సిటిజన్ బ్యాంక్ పురస్కారాలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో పదో వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ది సిటిజన్ కో-ఆపరేటీవ్ సొసైటీ (సిటిజన్ బ్యాంకు) ప్రతిభా పురస్కారాలు అందించింది. శనివారం సిటిజన్ బ్యాంకు యానాం బ్రాంచిలో పురస్కారాల ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆ సొసైటీ డైరెక్టర్ జె.సత్యనారాయణ, విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త ఈలప్రోలు విష్ణు వర్ధనరావులు పాల్గొని నలుగురు విద్యార్థులకు ఒక్కక్కరికీ రూ.10 వేలు చొప్పున చెక్కు, ప్రశంసాపత్రంలను అందజేశారు. రాయుడు సూర్య యశ్వంత్, గోకవరపు లక్ష్మీ పూర్ణిమ, మండవిల్లి వీరవెంకట షణ్ముక్, పెసల లీలా సత్య ప్రసన్న ఈ ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ జె.సత్యనారాయణ మాట్లాడుతూ తమ సొసైటీలో సభ్యులుగా ఉన్నవారి పిల్లలు అత్యధిక మార్కులు సాధించిన వారికి గత పదేళ్లుగా ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్టు తెలిపారు. సభ్యులకు మెరగైన సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. సభలో బ్రాంచి మేనేజర్ కాశి అశోక్ కుమార్, ఈలప్రోలు విష్ణువర్ధనరావు, నామాడి అప్పారావు, పలువురు ఖాతాదారులు ప్రసంగించారు.

సేవకులకు టోకెన్లు అందజేస్తున్న మల్లాడి

నేడు ఓల్డేజ్ హోమ్ రజతోత్సవాలు

ప్రజాశక్తి - యానాం

యానాం ఓల్డేజ్ హోమ్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్థానిక బెజవాడ గార్డెన్‌లో ఉన్న అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో ఓల్డేజ్ హోమ్ వ్యవస్థాపకులు మల్లాడి కష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాలుగా ఓల్డేజ్ హోమ్‌లో సేవలందించి, యానాం క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చిన 286 మంది సేవకులకు మల్లాడి కృష్ణారావు చేతుల మీదగా ఒక్కొక్కరికీ రూ.పది వేల నగదు, నూతన వస్త్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కోఆర్డినేటర్ పెసల గంగయ్య సమక్షంలో మల్లాడి కష్ణారావు సేవకులకు టోకెన్లు అందజేశారు. వీరికి ఆదివారం జరిగే రజతోత్సవాల్లో అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జయప్రకాష్ నారాయణ, సిబిఐ మాజీ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ, ఎ.అన్నరసు, డాక్టర్ ఇ.శంకర్రావు పాల్గొనున్నారు.

8న అసిస్టెంట్ పోస్టుల భర్తీకి పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి స్టేట్ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అక్టోబర్ 8న రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు పుదుచ్చేరి, యానాం, మాహే, కారైకల్‌లో 22 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ అధికారులు తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S.No. 452/2021

Between:

Gadde Srinivasa Rao, S/o. Satyanarayana, Hindu, Aged 45 Years, R/o. D.No. 6-122/A, 2nd Floor, Alekya Apartment, Dairy Colony, Jakkampudi Guest House, Pidimgoyyi, Rajamahendravaram Rural, E.G.Dist.

...Plaintiff

AND

Kothala Renuka Sankari, W/o. Kothala Anand, Hindu, Aged 28 Years, R/o. D.No. 42-7-20, Kothapeta, Rajamahendravaram, E.G.Dist. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.09-10-2023 సంııరం తేదీ ఉదయం గంıı10:30 నిııలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నామా సత్యనారాయణ

రాజమండ్రి, **వి.డి.ఎల్.సూర్యనారాయణ**

30-9-2023. అడ్వకేట్స్, రాజమండ్రి.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P. 10/2020 in O.S. 111/2008

Between:

ఎమ్.ఎస్.ఎన్. చారిటీసు, కాకినాడ రిప్రెజెంటెడ్ బై అసిస్టెంట్ కమీషనరు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ...డిక్రీహోల్డర్

మరియు

1) అలుగోలు వీరభద్రరావు

2) అలుగోలు అప్పలరాజు ...జడ్జిమెంట్ ఎటార్క్స్

పై నెంబరు అమలు గ్రంధములో EP దాఖలా వారంటు సొమ్ము జడ్జిమెంట్ ఎటార్క్స్ నుండి రాబట్టుకొను నిమిత్తం వారి తాలూకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో **ది. 16-10-2023 సంıı తేదీన ఉదయం గం. 10-30 నిııల** లగాయితూ వేలం కాబడును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. వివరములకు DHr అడ్వకేట్ గారిని కానీ, కోర్టు అమీనాను కానీ సంప్రదించవచ్చును.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా) పిఠాపురం సబ్-రిజిస్ట్రారులో చేరిన పిఠాపురం మండలం, కుమారపురం గ్రామం, సర్వే నెం. 46/1, డో.నెం. 1-209 పెంకుటిల్లుకు హద్దులు, కొలతలు: **తూర్పు:** అ. 44.5 అం.లు - రాజవీధి; **దక్షిణం:** అ. 37.7 అం.లు - రాజవీధి; **పడమర:** అ. 44.5 అం.లు - జట్ల సోమరాజు గారి ఇల్లు; **ఉత్తరం:** అ. 39.7 అం.లు - అలుగోలు అప్పల స్వామి గారి ఇల్లు, మొత్తం విస్తీర్ణం 197 చుııగıı లు.

DHr కిమ్మత్తు : రూ. 2,00,000/-లు
అమీనా కిమ్మత్తు : రూ. 15,00,000/-లు
మార్కెటు రేటు : రూ. 15,34,000/-లు

NB : పై ఆస్తిని వేలంలో పాడుకొనదలచినవారు JDrs ది. 13-04-2016 సంıı తేదీన బొడ్డు చంటెమ్మ గారికి ఇవ్వవలసిన తనఖా బాకీకి లోబర్చి పాడుకొనవలెను.

వి.ఎస్. కమలాలయ

పిఠాపురం. DHR అడ్వకేటు, పిఠాపురం.

ది.30-9-2023 Cell: 92466 97166

ప్రకటన

ఇందువలనయావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు గుబ్బల గోవిందరాజులు S/o. (లేటు) గుబ్బల నాగేశ్వరరావు గారికి చెందిన క్రొత్త గైగోలుపాడు గ్రామం తాలూకు సర్వే నెం.200రు లోని చుıı గıı 190.5 ఇంటికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.8288/1999 మరియు సర్పవరం గ్రామం తాలూకు సర్వేనెం.218రు లోని యం.0.30 ట్లు వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు నెం.8292/1999 లు మరియు ఇతర కాగితములుతో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ది.16-09-2023వ తేదీన ఉదయం సుమారు 10 గంటల ప్రాంతములో క్రొత్త గైగోలుపాడు ఇంటి నుండి బయలుదేరి సర్పవరంలో గల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు బండి మీద వెళ్ళుచుండగా దారి మార్గంలో పోయినది. ఆ ఒరిజినల్ దస్తావేజులు వారికి ముఖ్యమై వున్నందున, ఇది ఎవరికైనా దొరికిన యడల నా అడ్రసుకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

విడియాల శివప్రసాద్, అడ్వకేట్,
మెయిన్‌రోడ్, రాయుడుపాలెం,
కాకినాడ రూరల్ మండలం,
సెల్: 99487 51642

ప్రకటన

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, లకడికపూల్, సంఘం, 2వ ఫ్లోరు, హౌస్ నెం.6-1-67/4రు కాపురస్తురాలు 1) పిడికిటి (లేటు) ఇంద్ర ప్రసాద్ గారి భార్య పిడికిటి శ్రీదేవి, 2) తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారా హిల్స్, రోడ్డు నెం.1 రు, మహేశ్వరి టవర్స్, డోరు నెం.6-3-248 రు, ప్లాటు నెం.202ఎ కాపురస్తులు 2) మెసర్స్ వేదవైష్ణవి డవలపర్స్ మేనేజింగ్ పార్టనర్ అయిన మారిపూడి హనుమంతరావు గారి కుమారుడు, మారిపూడి శ్రీధర్ ఉభయులు నాకిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియ చేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి నా క్లయింట్లకు సంబంధించినది అని యిందుకు సంబంధించి నా క్లయింట్లు ది.29-07-2021వ తేదీన శ్రీ కాకినాడ జిల్లా, కాకినాడ, రామారావుపేట కాపురస్తులు నేమాని (లేటు) సూర్యనారాయణ మూర్తి గారి కుమారుడు నేమాని కృష్ణ రాజశేఖర్ గారికి వ్రాయించి యిచ్చిన అన్-రిజిస్టర్డ్ జనరల్ పవరాఫ్ అటార్నీ ను రద్దు చేసుకొనియున్నారని సదరు అన్-రిజిస్టర్డ్ జనరల్ పవరాఫ్ అటార్నీ అమలులో లేదని కావున యావన్మంది ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా సదరు నేమాని కృష్ణ రాజశేఖర్ గారికి యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థికి ఎటువంటి సంబంధము లేదని వారు నా క్లయింట్ల తరపున ఎటువంటి లావాదేవీలు నెరపరాదని ఒకవేళ అట్లు నెరపినచో అవి మా క్లయింట్లను బైండ్ చేయవని యిందుమూలముగా యావన్మంది గ్రహించగలరని తెలియచేయడమైనది.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, హుక్కుంపేట పంచాయితీ పరిధిలో గల మోరంపూడి గ్రామం తాలూకు ప్రస్తుత సర్వే నెం. 98 (పాత సర్వే నెం. 70) యందు గల పూరా య. 22-78 ట్లు లలో మధ్యస్తం గా గల య. 16-78 ట్లు భూమికి హద్దులు: **తూర్పు:** పుంత. **దక్షిణం:** పుంత. **పడమర:** యితరుల భూమి. **ఉత్తరం:** రెడ్డి రామారావు వగైరాల భూమి.

యం.ఆర్.సత్యసాయి
అడ్వకేట్, డో.నెం. 86-11-11/1, వాడ్రేవు నగర్, సాయిబాబా గుడి దగ్గర, రాజమహేంద్రవరం.